# విజయ వేడుకే.. విజయదశమి

- నేడు దసరా పండుగ
- పాలపిట్ట దర్శనం... శుభాలకు చిహ్నం

మెదక్/మెదక్ రూరల్, అక్టోబర్ 22 : చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమిని జరుపుకొంటారు. మనిషి తన లోని కామ, క్రోద, మధ, మత్సర, మొహ, లోభ, స్వార్థ, అన్యాయ, అమానవత, అహంకారం అనే పది దుర్గుణాలను ఈ నవరాత్రుల్లో అమ్మవారిని పూజిస్తే దూరమవుతాయనేది నమ్మకం. విజయదశమి రోజున రాముడు రావణుడిపై గెలిచిన సందర్భమే కాకుండా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను పెట్టిన రోజు. రావణవధ, జమ్మి చెట్టుకు పూజ చేయడం ఆచారం, జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురడనే రాక్షసుడితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతడిని వధించి విజయాన్ని పొందిన సందర్భంగా 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకొన్నారు.

### మహిషాసురిడిని వధించిన అమ్మవారు

బ్రహ్మదేవుడి వరాలతో గర్వితుడైన మహిషాసురుడు దేవతలతో భీకరమైన యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్ర పదవిని చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొరపెట్టుకోగా, మహిషుడిపై వారిలో రగిలిన క్రోదాగ్ని ప్రకాశవంతమైన తేజంగా మారింది. త్రిమూర్తుల తేజం ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజం ముఖంగా, విష్ణు తేజం బహువులుగా, బ్రహ్మతేజం పాదములుగా కలిగి మంగళ మూర్తిగా అవతరించిన ఆమె పదునేనమిది చేతులను కలిగి ఉంది. దుర్గాదేవికి శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశం, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలం, హిమవంతుడు సింహమును వాహనంగా ఇచ్చా రు. ఇలా సర్వదేవత ఆయుధాలు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలబడి భీకరమైన యుద్ధాన్ని చేసింది. మహిషాసురుడి తరపున యుద్ధానికి వచ్చిన ఉదద్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బి డాలుడు మొదలైన వారిని సంహరించిన తర్వాత మహిషాసునితో తలపడి అమ్మవారు విజయం సాధించింది.



### శుభాలనిచ్చే పాలపిట్ట

దసరా పండుగలో పాలపిట్టకు ఉన్న ప్రాధాన్యం ఎనలేనిది, విజయదశమి రోజు పాలపిట్టను చూస్తే శుభాలు కలుగుతాయని, పాపాలు నాశనం అవుతాయంటారు. సర్వత్రా విజయాలు సైతం లభిస్తాయని, విశ్వాసం, పాండవులు, అజ్ఞాతవాసం పూర్తి చేసి తిరిగి వస్తుండగా పాలపిట్ట కనిపించింది. ఆ రోజు నుంచి వారు ఏది చేసినా విజయం సిద్ధించిందని పెద్దలు చెబుతుంటారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో పాలపిట్టను శుభసూచకమైన పక్షిగా పరిగణిస్తారు. ప్రత్యేకించి తెలంగాణలో భక్తిప్రవత్తులతో చూస్తారు. తెలంగాణ పాటు కర్ణాటక, బీహార్, ఒడిశా రాష్ట్ర పక్షి పాలపిట్టే అంటే ఈ పక్షికి ఉన్న ప్రాధాన్యం ఎంత గొప్పదో తెలుసుకోవచ్చు.

### ఆయుధ పూజ

దసరా ఉత్సవాల్లో అతి ముఖ్యమైనది ఆయుధపూజ, విజయదశమికి ముందు రోజు వచ్చే మహర్నవమి రోజు, కొందరు అదే రోజున ఈ పూజలు చేస్తారు. ఆయుధ పూజ అనేది చెడుపై మంచి సాధించిన విజయాన్ని దుర్గాదేవి మహిషాసురడనే రాక్షసుడిని సంహరించిన వేడుకగా జరుపుకొంటారు. ఆయుధపూజను అస్త్రపూజ అంటారు. ప్రజలు వారు ఉపయోగించే ఉపకరణాలు, ఆయుధాలు, యంత్రాలు మొదలైన వాటికి సైతం పూజలు చేస్తారు.

### జమ్మి చెట్టు

జమ్మిచెట్టుకు ఎంతో ప్రాధాన్యం ఉంది. పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్లడానికి ముందు తమ ఆయుధాలను జమ్మి చెట్టుపై దాచారిని తమకు విజయం కలుగాలని ఆ చెట్టును పూజించినట్లు తెలిసిందే. జమ్మి చెట్టుకు పూజలు చేసే సంప్రదాయం దేశమంతటా ఉంది. ఈ చెట్టును అగ్ని స్వరూపంగా భావిస్తారు. యజ్ఞాలు కోసం నిప్పు రాజేసేందుకు శమీ దారువునే ఉపయోగించేవారు. అందుకే దీన్ని అగ్నిగర్భ అంటారు. ఔషధ లక్షణాలు సమృద్ధిగా ఉన్న ఈ చెట్టు తెలంగాణ వృక్షం. సకల కార్యసిద్ధి కోసం, సర్వత్రా విజయ, క్షేమాల కోసం జమ్మి చెట్టును పూజించాలని పెద్దలు చెబుతారు.



## ఘనంగా తీజ్ ఉత్సవాలు

చిలిపిచెడ్, అక్టోబర్ 22 : మండల పరిధిలోని బద్రియా తండా ఘనంగా తీజ్ ఉత్సవాలు ఆదివారం నిర్వహించినట్లు బద్రియా తండా వాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల కులమాత దేవత, దుర్గామాతకు నిర్వహించే నవరాత్రుల పండుగను తీజ్ అంటామన్నారు. నవరాత్రులలో భాగంగా అమ్మవారి ఎదుట నవధాన్యాలతో ఏర్పాటు చేసిన తొమ్మిది బుట్టలలో.. తండాకు చెందిన పెండ్లికాని బాలికల చేత ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నవధాన్యాల బుట్టలలో నీళ్లు పోసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తామన్నారు. ఆదివారం నాటికి నవరాత్రులు ముగ్గింపు కావడంతో నవధాన్యాల బుట్టలను చెరువులో నిమజ్జనం చేసి.. లంబాడీల సాంప్రదాయ ఆటలతో, పాటలతో ఉత్సవాలు ఘనంగా జరుపుకొంటామన్నారు. ఆయా గ్రామాల తండాల గ్రామస్తులు శ్రీనివాస్‌నాయక్, కుణ్యానాయక్, దుర్గ్యానాయక్, సర్వన్, రాందన్ నాయక్ తదితరలు పాల్గొన్నారు.

బద్రియా తండాలో నవధాన్యాలతో ఉన్న బుట్టలను ఎత్తుకున్న బాలికలు



## మహాగౌరీ రూపంలో దుర్గామాత దర్శనం



ఏడుపాయల వనదుర్గా భవానీమాత మహాగౌరి రూపంలో దర్శనం

పాపన్నపేట,అక్టోబర్ 22 : ఏడుపాయల వన దుర్గా భవానీ మాత ఆదివారం మహాగౌరీ (మహిషాసురమర్ధిని) రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మూలవిరాట్ దుర్గామాతతో పాటు ఉత్సవ విగ్రహాన్ని సైతం మహాగౌరీ రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోకుల్‌షెడ్‌లో సుహాసిని దేవి పూజ సైతం నిర్వహించారు. ఇందులో భాగంగా పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామానికి చెందిన నవీన్ మౌనిక దంపతులు సుమారు రూ. 67 వేలు విలువగల వెండి పళ్లాన్ని అమ్మవారికి (ఆలయ చైర్మన్ బాలాగౌడ్)కు అందజేశారు.

## సొంతగూటికి చేరిన ఎంపీటీసీ



మంత్రి హరీశ్‌రావు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఎంపీటీసీ సునీతాదేవులా నాయక్

చిలిపిచెడ్, అక్టోబర్ 22 : బీఆర్‌ఎస్ పార్టీలో గెలుపొందిన గౌతాపూర్ ఎంపీటీసీ సునీతాదేవులా నాయక్  రెండు రోజు కింద బీజేపీలో చేరిన విషయం విదితమే. అనంతరం శనివారం రాత్రి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చిలిపిచెడ్ మండలం గౌతాపూర్ ఎంపీటీసీ సునీతాదేవులానాయక్ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో ఆమెను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బెస్త లక్ష్మణ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు యాదగిరి, శంకర్‌నాయక్, నాయకులు నాన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, ముకుందరెడ్డి, విఠల్ తదితరలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నర్సాపూర్ బీజేపీ అభ్యర్థికి నిరసన సెగ

నర్సాపూర్, అక్టోబర్ 22 : నర్సాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా మురళీయాదవ్‌ను అధిష్టానం ప్రకటించడం తీవ్రంగా ఖండిస్తున్నామని మురళీ యాదవ్‌కు మద్దతు తెలిపే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, రాష్ట్ర నాయకుడు రఘువీర్‌రెడ్డి, మల్లేశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన వ్యక్తికి టికెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ పార్టీ కోసం ఎన్నో ఏండ్లుగా  పార్టీ బలోపేతానికి పనిచేస్తున్న తమను కాదని ఈ మధ్యనే పార్టీలో చేరిన మురళీయాదవ్‌కు టికెట్ కేటాయించడం సరికాదన్నారు.  నియోజకవర్గంలో 8 మండలాలు ఉంటే ఆరు మండలాల అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు , నియోజకవర్గ స్థాయి నాయకులు, బీజేపీ కార్యకర్తలు అధిష్టానం ప్రకటించిన మురళీయాదవ్‌ను మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా లేరని వెల్లడించారు.  అధిష్టానం నర్సాపూర్ టికెట్ విషయంలో మరోమారు పున:రాలోచన చేసి  పార్టీకి  కృషి చేస్తున్న వారికి టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.  నాయకులు రవిగౌడ్, నగేశ్‌గౌడ్, ప్రేమ్‌కుమార్ యాదవ్, గుండం శంకర్, అరవింద్‌గౌడ్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### మురళీయాదవ్‌కు మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదు..



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657